

# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

సోమవారం I 04 I సెప్టెంబర్ I 2023 I పేజీలు : 8


## తుమ్మలను కలిసిన సిఎల్పి నేత భట్టి విక్రమార్క



**దమ్మపేట, సెప్టెంబర్ 3(మనం న్యూస్):** మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తుమ్మల స్వగ్రామమైన గండుగులపల్లి గ్రామానికి భ ట్టి విక్రమార్క వెళ్లారు. ఈ సందర్భంగా తుమ్మల భట్టికి సాదరంగా స్వాగతం పలికారు. వీరిద్దరి మధ్య ప్రస్తుత రాజకీయాలపై సుదీర్ఘమైన చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలోకి రావాలంటూ తుమ్మలను భట్టి ఆహ్వానించారు. అనంతరం తుమ్మల మాట్లాడుతూ కార్యకర్తలు, అనుచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం నగర అధ్యక్షులు జావిద్, సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు మట్టా దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిసిని కాపాడింది కేసీఆర్

### పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారు
### మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
### ఆర్టీసీ కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన



**ఖమ్మం, సెప్టెంబర్ 3(మనం బ్యూరో) :** ఆర్‌టిసి కాపాడింది ముఖ్యమంత్రి కేసీఆరేనని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఖమ్మంలోని బస్టాండ్ పక్కన ఆర్టిసి కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి మంత్రి అజయ్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్ స్టాండ్ నిర్మాణం కోసం అనేక ఇబ్బందులు పడినం.. అనేక మంది అధికారులను ఇబ్బందులు పట్టి మరి పూర్తి చేసిన. నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారుల వెంట పడిన. వారిని నిత్యం ఇబ్బందులు పెట్టిన అధికారులు పెద్ద మనసు చేసుకుని పూర్తి చేశారు. మధ్యలో కరోనా వచ్చింది. అలాంటి క్లిష్ట పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కొని నిలబడి నేడు సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసి 43 వేల కుటుంబాల జీవితాల్లో కేసీఆర్ వెలుగులు నింపారని అన్నారు. హైదరాబాద్లోని ఎంజిబిఎస్, జెబిఎస్ బస్ స్టాండ్ తరువాత అంత పెద్ద బస్ స్టాండ్ మన ఖమ్మంలోని ఉందన్నారు. 30 ప్లాట్ ఫాం తో అద్భుతంగా తీర్చిదిద్దినం. ఏం చేశావయ్యా నీ ఖమ్మం కు అని ఎవరైనా అడిగితే ప్రజలకు అవసరమయ్యే అద్భుతమైన బస్ స్టాండ్ నిర్మాణం చేసినం అని గర్వంగా చెప్తా. పక్కనే టూరిజం హోటల్, బహుళ సంస్థల షాపింగ్ మాల్ హోటల్స్ వచ్చినాయి. ఆర్టీసి సంస్థల అభివృద్ధి కోసం రూ.200 కోట్లు రుణం తీసుకుని అభివృద్ధి చేస్తాం. మాల్ అండ్ మల్టీప్లెక్స్ లు, కన్వెన్షన్ హాల్స్ ఇలా కమర్షియల్ సంస్థలు ఎర్పాటు చేస్తున్నాం. ఖమ్మంలో ఇంతటి అద్భుత కన్వెన్షన్ హాల్ లేదు.. దాదాపు 2వేల మందికి సరిపడుగా అధునాతన డిజైన్ తో రూ.40 కోట్లతో నిర్మిస్తున్నాం. ఆర్టీసీకి ఆదాయం వస్తే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలమన్నారు. సంస్థను కాపాడటంతో పాటు రవాణా సౌకర్యాలను సులభతరం చేస్తాం. కొందరు పిచ్చి వెదవలు ఆర్టీసి అస్థులపై కేసీఅర్ కన్నేశాడు అని కారుకూతలు కూస్తున్నరు.. ఆ వెదవలు చెప్తున్నా.. ఆర్టీసి సంస్థ కు ఆస్తులు క్రియేట్ చేసి సంస్థను బ్రతికించిందే కే సీ అర్ రా అని హాట్‌గా స్పందించారు. కరోనా కష్టకాలంలో ఆర్టీసి మూసే పరిస్థితి వచ్చింది.. ఎక్కడ వెరకకుండా ప్రభుత్వం తరుపున నిధులు మంజూరు చేసి సంస్థను బ్రతికించింది కేసీఅర్ మాత్రమేనని తెలిపారు. కేసీఅర్ కాకుండా ఎవరు ఉన్నా ఈ పాటికే సంస్థను మూసివేసేవి. ఆర్టీసి బస్సులు ప్రతి రోజు 6 లక్షలు డిజిల్ వినియోగిస్తాయి. ఒక పక్కన నష్టాలు వస్తున్నా ఎక్కడ వెనకడుగు వెయ్యకుండా నిర్విరామంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించామన్నారు. ఖమ్మం చైతన్య పరమైన, లెఫ్ట్ అభ్యుదయ భావాలతో ప్రజలు ఉన్నారు.. విజ్ఞులైన ఖమ్మం ప్రజలకు ఎవరు ఎంటో బాగా తెలుసునని 2లో..

> రాజకీయ నిరుద్యోగులు వస్తున్నారని, వారి పట్ల జాగ్రత్తగా ఉండండి, వారు పదవిలో ఉన్న అంత కాలం ఖమ్మంలో ఒక్క శిలాఫలకం కూడా నిర్మించలేదు, ఖమ్మంకు తట్టెడు మట్టి కూడా పోయనివాడు అసెంబ్లీ గేటు తాకనీయనని అంటాడా?, ముసలి కన్నీరు కారుస్తూ డబ్బు రాజకీయం చేయాలి అని వస్తున్నారు, వారిని ప్రజలు తరిమికొట్టాలన్నారు. ఎన్నికలు వస్తున్నాయని వస్తారు కొందరు.. టక్కు టమార గోకర్ణ గజకర్ణ విద్యలు ప్రదర్శిస్తారు.. వాళ్ళ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాళ్ళు జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమీలేదు. ఒక్క శిలాపలకం కూడా లేదు జిల్లాలో.. చేస్తే కదా ఉండేది. వాళ్ళు కూడా మాట్లాడతారు.. కేసీఅర్ ను గద్దె దింపుతాం.. బంగళాకాతంలో కలుపుతామని ప్రేలాపనలు పేలుతున్నరు. ప్రజలే మీ భరతం పడతారు.
>
> **– మంత్రి పువ్వాడ**

## ఓటు ప్రాధాన్యతను తెలియజెప్పాలి

### బిఎల్ఓలకు కలెక్టర్ ఆదేశం



**ఖమ్మం, సెప్టెంబర్ 3(మనం బ్యూరో) :** ఓటు ప్రాధాన్యతను యువతకు తెలియజేసేలా, 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు అయ్యేలా బి.ఎల్.ఓలు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. ఓటర్లకు సంబంధించి పెండిరగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఆదివారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి, మద్దులపల్లి, ముదిగొండ మండలం ముదిగొండ, మేడేపల్లి, యడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఎన్ని ఫారాలు స్వీకరించింది అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఎన్ని డూప్లికేట్ ఓటర్లు ఉన్నది, ఓటుకు ఫోన్ నెంబర్ ట్యాగ్ చేసింది, పోలింగ్ కేంద్ర పరిధిలో ఎంతమంది ఓటర్లు ఉన్నది, ఎంత మంది 18-19 సంవత్సరముల వయస్సు కలిగిన ఓటర్లు ఉన్నది, ఓటరు నిష్పత్తిలో ఎంత మంది ఉండాల్సింది అడిగి తెలుసుకున్నారు. కేంద్ర పరిధిలో ఉంటున్న విఐపి, వివిఐపిలు ఓటర్ల జాబితాలో ఉన్నది లేనిది చూడాలన్నారు. సెక్టార్ అధికారులు తమ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల సందర్శన చేయాలని ఆయన తెలిపారు. ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్తను సేకరించే శానిటేషన్ వాహనాల ద్వారా స్పెషల్ క్యాంపేయిన్ డే గురించి ప్రజలకు తెలియజేసేలా వాయిస్ సందేశాన్ని ప్రచారం చేయాలన్నారు. స్పెషల్ క్యాంపేయిన్ డే లు నిర్వహించే చోట బ్యానర్లను ఏర్పాటు చేయాలని, ఓటరు జాబితాలో 2లో..

## ఎంపీ నామ విస్తృత పర్యటన

### పలు కుటుంబాలకు నామ పరామర్శ





**ఖమ్మం, సెప్టెంబర్ 3(మనం బ్యూరో) :** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం నగరం తో పాటు జిల్లా లో విస్తృతంగా పర్యటించి, పలు కుటుంబాలను పరామర్శించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

**ఖమ్మం లో పరామర్శలు**

గుట్టల బజార్ లో ఇటీవల మృతి చెందిన డాక్టర్ రాధాకృష్ణ మూర్తి గారి ఇంటికెళ్లి వారి సతీమణి యలమంచిలి సరళాదేవి గారి చిత్ర పటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులు డాక్టర్ రవీంద్రనాథ్, డాక్టర్ రామ కోటేశ్వరరావు, డాక్టర్ నాగమణి, డాక్టర్ రమాదేవి తదితరులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.సరలాదేవి గారి ఆత్మకు శాంతి కలగాలని నామ దైవాన్ని వేడుకున్నారు. . ఖమ్మం బాలాజీనగర్ లోని శ్రేష్ట హాస్పటల్ లో తాళ్లూరి హరీష్ తండ్రి తాళ్లూరి మలేశ్వరరావును నామ పరామర్శించారు. అలాగే ఖమ్మం ఆర్.టి.ఓ ఆఫీస్ రోడ్ లో ఉంటున్న ఎన్.ఆర్.ఐ క్రిష్ణప్రియ కాలు ఫ్యాక్చర్ అయ్యింది. వారిని కూడా నామ పరామర్శించారు. ఖమ్మం రూరల్ మండలం కరుణాగిరి లో గునుగుంట్ల శ్రీనివాసు 2లో..

# డాక్టర్ సర్వేపల్లి పురస్కారాన్ని అందుకున్న ఐలయ్య




**ఖమ్మం , సెప్టెంబర్ 3(మనం న్యూస్) :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక పురస్కారాన్ని ఖమ్మం రూరల్ మండలం మంగళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు పంజాల ఐలయ్య అందుకున్నారు.జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ పుడమి సాహితీ వేదిక పురస్కారాల ప్రదానోత్సవం నల్లగొండ లో ఆదివారం జరిగింది.విద్యా రంగంలో ఐలయ్య చేసిన కృషి కి గాను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు శ్రీ నాధ మహాకవి వంశీయులు డాక్టర్ కావూరి శ్రీనివాస శర్మ,గిడుగు వెంకట రామ మూర్తి పంతులు 4వ తరం వారసులు గిడుగు వేంకట నాగేశ్వరరావు,భక్త రామదాసు 10 వ తరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు,కవయిత్రి మొల్ల 14 వ తరం వారసులు శివ శంకరయ్య,మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సమితి చైర్మన్ డాక్టర్ చలమల హైమావతి చేతుల మీదుగా సర్వేపల్లి పురస్కారం తో పాటు జ్ఞాపిక ప్రశంసాపత్రంతో ఘనంగా సత్కరించారు.సభకు పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డి అధ్యక్షత వహించారు .డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక పురస్కారాన్ని అందుకున్న ఐలయ్య ను పలు ఉపాధ్యాయ సంఘ నాయకులు అభినందించారు

# ఐక్యతతోనే పద్మశాలీల సమస్యల పరిష్కారం



**తొర్రూరు, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** ఐక్యతతోనే పద్మశాలీల సమస్యల పరిష్కారం సాధ్యమని పద్మశాలి సంఘం జిల్లా కన్వీనర్ వన్నాల సాగర్ అన్నారు. హైదరాబాదులో జరిగిన పద్మశాలీల రాజకీయ శంఖారావం సభకు ఆదివారం డివిజన్ కేంద్రం నుంచి పద్మశాలి ప్రతినిధులు తరలి వెళ్లారు. స్థానిక విశ్రాంతిభవనం ఎదుట శంఖారావం సభ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....అన్ని రంగాల్లో ముందున్న పద్మశాలీలు రాజకీయ రంగంలో వెనుకంజలో ఉన్నారని, రానున్న రోజుల్లో ఐక్యతను చాటి రాజ్యాధికారం సాధించుకుందామని అన్నారు. బీసీ జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న పద్మశాలీకు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం లేదని, అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకొని చట్టసభలకు ప్రాతినిధ్యం కల్పించకుండా విస్మరిస్తున్నాయని అన్నారు. గ్రామాల్లో వార్డు సభ్యుడి నుంచి అసెంబ్లీ వరకు పద్మశాలీల ప్రాతినిధ్యం ఉండే విధంగా రానున్న రోజుల్లో క్రియాశీలకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు.బడుగు వర్గాలు, పద్మశాలీలు మరింత అభివృద్ధి చెందాలంటే చట్టసభల్లో పద్మశాలీలకు తగిన ప్రాధాన్యం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వంగ అమరేందర్, చందా రాజు, బుదారపు చంద్రమౌళి, మార్గం ఉపేందర్, గుండా ప్రభాకర్, కొండబత్తుల వీరయ్య, జిగిజెర్ల శ్రీను, అనుమాండ్ల వెంకటేశ్వర్లు, బొమ్మ వెంకటేశ్వర్లు, ములక కృష్ణమూర్తి, కేసముద్రం నుండి మండల అధ్యక్షులు సామల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అధ్యాపకులుగా డా.సత్యవతి, డా.సురేష్ బాబు





**ఖమ్మం, సెప్టెంబర్ 3(మనం న్యూ స్) :** స్థానిక ఎస్ ఆర్.బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల కు చెందిన కామర్స్ అధ్యాపకురాలు,ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఏ.ఆర్ . సత్యవతి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.సురేష్ బాబు లకు2023 వార్షిక విద్యాసంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యా శాఖ ఉత్తమ అధ్యాపకులుగా ఎంపిక చేస్తూ, ఆదివారం ఉత్తర్వులు జారీ చేసిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు.ఇరువురు కళాశాల న్యాక్ గుర్తింపు లో కీలక పాత్ర పోషించారని వెల్లడించారు.తమ సబ్జెక్టులలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగిన సదస్సుల్లో పరిశోధనా పత్రాలను సమర్పించారని తెలిపారు.మంగళవారం గురుపూజోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో అవార్డులు స్వీకరిస్తారని తెలిపారు.కళాశాల అధ్యాపక, అధ్యాపకేతరలు వారికి ప్రత్యేక అభినందన పూర్వక శుభాకాంక్షలు అందజేశారు.

# ఖమ్మం అసెంబ్లీ సీటుని మైనార్టీ కు కేటాయించాలి



**ఖమ్మం, సెప్టెంబర్ 3(మనం న్యూస్) :** ఖమ్మం అసెంబ్లీ సీటుని మైనార్టీకులు ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటే బాబా పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం అసెంబ్లీ పరిధిలో 60 వేలు పైన ఉన్న ముస్లిం ఓటర్లు ఉన్నారని, వారికి అన్యాయం చేయొద్దని తప్పకుండా కాంగ్రెస్ పార్టీ తరపున మైనార్టీలకు ఇచ్చి తగిన న్యాయం చేయాలని కోరారు. గత పది సంవత్సరాల నుండి ఖమ్మం సీటు ఏదో ఒక కారణంతో మైనార్టీలు సీటును త్యాగం చేస్తున్నారని తెలిపారు. రేపు జరగబోయే సార్వత్రిక ఎలక్షన్లో ఈసారి మైనార్టీలు త్యాగం చేసే ఆలోచనలో లేరని, తప్పకుండా ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థిగా మైనార్టీ క్యాండిడేట్ ని అధిష్టానం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాలు పార్టీ కోసం పనిచేసి అనేక కార్యక్రమాలు సమయము డబ్బుని వృధా చేసి ఎన్నికల సమయంలో ఆఖరి రోజుల్లో ఎవరో ఒక నాయకుడు లేదా వేరే పార్టీ నుండి వచ్చిన నాయకులకు సీటు కేటాయించడం ఎంతవరకూ సమంజసము కాదన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్క సీట్ అయినా మైనార్టీ కి కేటాయించండని కోరారు. ఈసారి మైనార్టీ కి ఇవ్వకపోతే తాడోపేడో తేల్చుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థిగా మహమ్మద్ జావిద్, తాను దరఖాస్తు చేసుకున్నామని, ఇద్దరికిలో ఎవరికిచ్చినా పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది కాబట్టి కర్ణాటక తరహాలో తెలంగాణలో కూడా ఎక్కువ సీట్లు ముస్లింల కేటాయిస్తే చాలా బాగుంటుంది సూచించారు. వచ్చేవారం రాష్ట్రవ్యాప్త ముస్లిం మైనార్టీ పెద్దలు అందరూ కలిసి ముస్లింలకు ఎన్ని సీట్లు ఇవ్వాలి దాని మీద ఒక నిర్ణయం తీసుకొని ఏఐసీసీ నాయకులు.తెలంగాణ ఇన్చార్జ్.టిపిసిసి అధ్యక్షుడు.సీఎల్పీ లీడర్ కు సంబంధించిన నాయకులు అందరికీ మెమోరండం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో ఖమ్మం జిల్లా మైనార్టీ అధ్యక్షులు హుస్సేన్ , రబ్బాని , గౌస్, అబ్బాస్, నగరం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గురువాయిగూడెం సమీపంలో డీసీఎం లారీ దగ్ధం



**కూసుమంచి,సెప్టెంబర్ 3(మనం న్యూస్):** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం గుర్వాయిగూడెం సమీపంలో ఖమ్మం – సూర్యాపేట జాతీయ రహదారిపై కెమికల్ లోడుతో వెళుతుండగా ప్రమాదవశాత్తు లారీ ద గ్ధమైంది. డ్రైవర్ సజీవదహనమయ్యాడు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కూసుమంచి సీఐ జితేందర్ రెడ్డి , ఎస్ఐ రమేష్ కుమార్ ఘటనా స్థలాన్ని సందర్శించారు. రసాయనం నింపిన డ్రమ్ముల లోడుతూ , తుని నుంచి చర్లపల్లి కి వెళ్తున్నా. ఘటన స్థలాన్ని సిఐ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

# ఓటు ప్రాధాన్యతను తెలియజెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

ఫోటో, ఇతర మార్పులు ఉన్నట్లయితే వాటిని ఫామ్-8 ద్వారా ఓటర్లతో నమోదు చేయించేలా బిఎల్ఓ లు చర్యలు చేపట్టాలని తెలిపారు. బిఎల్ఓ రిజిస్టర్, ఓటర్ల నమోదు పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. విఆర్ఏ లు బిఎల్ఓ లుగా ఉండి, ఇతర శాఖల్లో సర్దుబాటు అవగా, అట్టి వారి నుండి బిఎల్ఓ రిజిస్టర్లు, ఫారాలు క్రొత్త బిఎల్ఓ లకు అప్పగించేలా చర్యలు చేపట్టాలన్నారు. క్రొత్త బిఎల్ఓ లకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. అక్టోబర్ 1, 2023 నాటికీ 18 సంవత్సరాలు నిండిబోయే వారందరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి, పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓలు డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరల్ హార్డ్ కాపీ, అన్ని రకాల ఫారాలతో అందుబాటులో ఉంటారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పర్యటన సందర్భంగా ఖమ్మం రూరల్ మండలం తెల్దారు పల్లిలో వెంచర్ లే అవుట్, గ్రీన్బెల్ట్ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ముదిగొండ మండలం యడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మనఊరు బూామనబడి పనులను పరిశీలించి ఈ నెల 30లోపు పనులన్నీ పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఖమ్మం రూరల్, ముదిగొండ తహసీల్దార్లు రామకృష్ణ, రామారావు, ఖమ్మం రూరల్ సెక్టార్ అధికారి రాజారావు, బిఎల్ఓ లు, అధికారులు తదితరులు వున్నారు.

# ఆర్‌టిసిని కాపాడింది కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. బిఆర్ఎస్ నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జెడ్పీ సెంటర్ లింగాల కమల్ రాజ్, వైస్ చైర్మన్ ధనలక్ష్మి, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, ఆర్టిసి ఇడి (కరీంనగర్ జోన్)వినోద్ కుమార్, కృష్ణకాంత్(కమర్షియల్), సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఏఎంసి చెర్మన్ దోరేపల్లి శ్వేత, భీరెడ్డి నాగచంద్రా రెడ్డి, ఆర్టిసి ఆర్ఎం వెంకన్న, కార్పొరేటర్ లు పాల్గొన్నారు.

# ఎంపీ నామ విస్తృత పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

(వాసు స్వామి) మాతృమూర్తి లక్ష్మి ఇటీవల చనిపోయారు. వారి కుటుంబ సభ్యులను కూడా నామ పరామర్శించారు.అలాగే ఖమ్మంలో కొండ్రు సత్యనారాయణ ను , ధనాల శ్రీను ను, రాయపూడి జైకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఖమ్మం కొత్తగూడెంలో ఎర్రబోయిన ముత్తమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి , శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపారు. అల్లీపురం లో రావూరి సత్యనారాయణ మృతికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు.

**ఆస్పత్రిని ప్రారంభించిన నామ**

ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని నెహ్రూనగర్ లో శరత్ చంద్ర హాస్పటల్ ను ప్రారంభించి, శుభాశీస్సులు అందజేశారు

**నూతన వధు వరులకు ఆశీర్వాదం**

ఈ సందర్భంగా ఖమ్మం కొత్తగూడెంలో చిమ్మట వెంకన్న గారి ఇంటికెల్లి నూతన వధూవరులు నాగరాజు – మానస లను అక్షింతలు వేసి, ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాల్లో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, ,పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ , కార్పొరేటర్లు పైడిపల్లి రోహిణి, రావూరి కరుణా సైదుబాబు, కిలారు రాంబాబు, ఖమ్మం రూరల్ మండల రైతు కన్వీనర్ అక్కినపల్లి వెంకన్న,తాళ్లూరి శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, జర్పుల వెంకన్న, లక్ష్మణ్ నాయక్, రమేష్ , నామ సేవా సమితి నుంచి రేగళ్ల కృష్ణ ప్రసాద్, మునిగంటి భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో మహిళలకు 33% సీట్లు ఇవ్వాలి

## పిఓడబ్ల్యు నాయకుల డిమాండ్

**ఇల్లందు, సెప్టెంబర్ 3(మనం న్యూస్):** ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) జిల్లా కమిటీ సమావేశం ఎల్లన్న విజ్ఞాన భవన్లో ఆదివారం ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కల్తీ రాములమ్మ అధ్యక్షతన ఇల్లందులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ప్రగతిశీల మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకురాలు భయ్యా శారద పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో,రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు రానున్న ఎన్నికలలో అసెంబ్లీ పార్లమెంటుకు 33శాతం సీట్లు మహిళలకు ఇవ్వాలని,అన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు సైతం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వాలు మహిళలపై రక్షణ కల్పించడంలో,మహిళా రక్షణ చట్టాలను అమలుచేయడంలో విఫలం చెందాయని అందువల్ల మహిళలపై ఎవివక్షత, అణిచివేత,లైంగిక దాడులు,హత్యలు జరుగుతున్నాయని విమర్శించారు ఢిల్లీలో మహిళా రేజ్లర్లపై లైంగిక దాడికి పాల్పడిన బ్రిజ్జిభూషణ చరణ్ సింగ్ ను బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ కాపాడారని ఆరోపించారు. హిందుత్వ ఫాసిస్టు శక్తులు మహిళల అణిచివేతకు పూనుకున్నాయని ఈ ఘటన స్పష్టం చేస్తుందని ఆమె అన్నారు. మహిళల రక్షణ చట్టాలను కట్టుదిట్టంగా అమలుచేయాలని ఆమె డిమాండ్ చేశారు.1250 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ధరను పెంచిన మోడీ ప్రభుత్వం 200 రూ.తగ్గించి మహిళా ఉద్ధరణ చేసినట్లుగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని ఆమె డిమాండ్ చేశారు.అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని,




విస్తరిస్తున్న విష జ్వరాలకు వైద్యం అందించాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా గౌరవాధ్యక్షురాలు నోముల కళావతి,ఉపాధ్యక్షులు కల్తీ రాములమ్మ,సహాయ కార్యదర్శి మల్లూరు సుగుణ,మోకాళ్ళ సుగుణ,ప్రధాన కార్యదర్శి శారద, జిల్లా నాయకులు రేళ్ళ నాగలక్ష్మి చింత లాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆలీ పాషా బ్రదర్స్ దారెటు...!

## తుమ్మల వైపా...?
## తెల్లం వైపా....?



**భద్రాచలం, సెప్టెంబర్ 3(మనం న్యూస్) :** సుమారు 2,000 మంది సామాజిక వర్గాన్ని కార్యకర్తలను, వ్యాపారస్తులను ప్రభావితం చేసే భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పయనం ఎటువైపు అని భద్రాచలంలో చర్చ సాగుతోంది. భద్రాచలానికి చెందిన మస్తాన్ వలి వెనుక సుమారు వేలాది మంది కార్యకర్తలు,తన



సామాజిక వర్గానికి చెందిన కార్యకర్తలు ఉన్నారు. 1988 నుంచి తుమ్మల అనుచరుడుగా ఉంటూ తెలుగుదేశం మండల అధ్యక్షుడిగా చేసిన ఆలీ పాషా కు ఎటువైపు వెళ్ళాలి అని ఆలోచన మదిలో కొనసాగుతోంది. ఒకవైపు చిన్ననాటి స్నేహితుడు తెల్లం వెంకట్రావు, మరోవైపు మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఇరువురు బాగా కావలసిన వాళ్లు. గతంలో ఇద్దరు ఒకే పార్టీ టిఆర్ఎస్ లో ఉండటం వల్ల ఇద్దరికీ అనుకూలంగా పనిచేసి వెయ్యి మంది కార్యకర్తలను టిఆర్ఎస్ లోనికి తీసుకోవచ్చారు. ఇప్పుడు తుమ్మల కాంగ్రెస్ లోనికి వెళతారు అనే ప్రచారం జరుగుతున్న సందర్భంలో తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ లో ఉండటంతో ఇద్దరిలో ఏ కన్నును ఎంచుకోవాలో అర్థం కాని పరిస్థితి ఉంది. ఆలీ పాషా తమ్ముడు మస్తాన్ వలి డిస్ట్రిబూటర్స్ ప్రెసిడెంట్గా కొనసాగుతున్నారు. ఆలీ పాషా తండ్రి అబ్దుల్లా తాపీ కార్మిక సంఘం నాయకుడిగా ముస్లిం మైనారిటీ నాయకుడిగా కొనసాగుతున్నారు. ఈ కుటుంబ వెనుక సుమారు 2,000 మంది కార్యకర్తలు ప్రభావితంలో ఉన్నారు .మీరు ఎటువైపు వెళ్తే అటువైపే వస్తామని కూడా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వీరి దారెటు అనేది నేడు భద్రాచలం పట్టణ వ్యాప్తంగా జరుగుతున్న చర్చ. నేటి రాజకీయ పరిస్థితుల్లో ప్రజల వైపే తాముంటామని ఆలీపాషా బ్రదర్స్ అంటున్నారు.

# అఖిలభారత యాదవ మహాసభ తరపున అభిషేక్ కు ఘనసన్మానం

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 3 (మనం న్యూస్) :** నేటి యాదవ యువతకు ఆదర్శం ఈ యువకుడి సైకిల్ యాత్ర. అహిర్రెజ్మెంట్లో మన కుల రిజర్వేషన్ తీసేసినందుకు యాత్ర చేస్తున్న అభిషేక్ ఐర్ రెస్మెంట్లో యాదవులకు రిజర్వేషన్ కల్పించాలని సంకల్పంతో ఉత్తరప్రదేశ్ నుంచి భారతదేశం సైకిల్ యాత్ర చేస్తున్నటువంటి ఉత్తర ప్రదేశ్ వాసి అభిషేక్ యాదవ్ ను ఆదివారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ తరపున ఘనంగా సన్మానంచారు. అనంతరం యాత్ర చేస్తున్నటువంటి అభిషేక్ యాదవ్ కి నగదు రూపంలో సుమారు 3000 రూపాయలు సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు దేగల రాజు యాదవ్ జిల్లా యూత్ అధ్యక్షులు గౌడపర్తి రాంబాబు, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు కందుల రాము, ప్రచార కార్యదర్శి నరేష్ అఖిల భారత యాదవ మహాసభ మండల ప్రధాన కార్యదర్శి దేగల ధర్మయ్య యాదవ్, యూత్ నాయకులు గంగరాజు యాదవ్ హరీష్ యాదవ్ మోహన్ యాదవ్ సవీన్ యాదవ్,



, మర్లపాటి రాజు యాదవ్, కోటేశ్వరావు యాదవ్, రవి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# దొంగల చోరీ

**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 03(మనం న్యూస్):**
అశ్వారావుపేట మండలం కాలింగల బజార్ ఒక ఇంటిలో మంగ అనే మహిళ దగ్గర మూడు తులాల బంగారాన్ని దొంగలు దోచుకున్నారు. వివరాల్లోకి వెళితే అశ్వారావుపేట కాలింగ్ బజార్లో ఒక ఇంటిలో అద్దెకు ఉంటున్నారు. తెల్లవారుజామున మూడు గంటల సమయంలో నిదర పోతున్న అమ్మాయి చెవులకున్న దిద్దులు చోరీ చేసినట్టు మహిళ చెబుతుంది. సమాచారం అందుకున్న పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి వచ్చి విచారించారు.



# ప్రత్యేక వాటర్ నమోదు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్



**దమ్మపేట, సెప్టెంబర్ 3(మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని నాచారం, లింగాలపల్లి, జమీదారు బంజార, వడ్లగూడెం, అల్లిపల్లి , గణేష్ పాడు, తొట్టిపంపు, రెడ్యాల పాడు, బలరాజుగుడెం గ్రామాల్లో స్పెషల్ సమ్మరి రివిజన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని, పోలింగ్ స్టేషన్లను జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు పరిశీలించారు.అనంతరం అల్లిపల్లి గ్రామ వద్ద అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ఏర్పాటు చేయటం కోసం స్థలాన్ని పరిశీలించారు, అనంతరం గృహలక్ష్మి లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించటం జరిగింది ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం సందర్భంగా బోనాలు



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 3 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామం లో గల ముత్యాలమ్మ ఆలయం లో శ్రావణమాసం సందర్భంగా ముత్యాలమ్మ తల్లికి ఆదివారం రోజున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలతో మొక్కులు చెల్లించారు. ఊరిని ఊర్లో ప్రజలందరినీ చల్లగా ఆ తల్లి చూస్తుందని నమ్మకంతో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో బోనం ఎత్తి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ అని భక్తులు తెలిపారు.

# ధ్వంసమైన జనసేన పార్టీ జెండా దిమ్మ

**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 03(మనం న్యూస్):** జనసేన పార్టీ జెండా తిమ్మెను గుర్తు తెలియని దుండగులు శనివారం రాత్రి ధ్వంసం చేశారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా శనివారం అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామంలో జనసైనికులు పార్టీ జెండా దిమ్మను ఏర్పాటు చేసి నియోజకవర్గ ఇన్చార్జ్ దేగల రామచంద్రరావు చేత ప్రారంభం చేయించారు. శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు పార్టీ జెండా దిమ్మను ధ్వంసం చేశారు. ఆదివారం ఉదయం గుర్తించిన జన సైనికులు అశ్వారావుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రజాక్షేత్రంలో ప్రజలకు మంచి చేయాలి తప్ప జెండా దిమ్మలను ధ్వంసం చేసే నీచమైన సంస్కృతికి పాల్పడకూడదని ఇది ఒక పిరికిపందన చర్యగా చూస్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ దేగల రామచంద్రరావు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దిమ్మను ధ్వంసం చేసిన వారిని గుర్తించి పోలీసులు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లం రామకృష్ణ, గుమ్మల్ల పోసి, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.



# బిజెపిని, బిఆర్ఎస్‌ను ఓడించడమే వామపక్షాలు లక్ష్యం

ఎర్రుపాలెం,సెప్టెంబర్3(మనం న్యూస్): ఈ సంవత్సరం చివరలో ఐదు రాష్ట్రాలలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో బిజెపి పార్టీకి అనుకూలమైన పరిస్థితులు లేక పోవడంతో జమిలి ఎన్నికలను తెర పైకి తెచ్చి లబ్ధి పొందాలని దురాలోచన మోడీ సర్కార్ చేస్తుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు ఘాటుగా విమర్శించారు. మండల కేంద్ర మైన ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనం నందు సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశాన్ని గామసు జోగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ కేంద్రం లో ప్రతి పక్షాలు పూర్తిగా బలపడక ముందే లోకసభ ఎన్నికలు నిర్వహించాలని బిజెపి ప్రభుత్వం అత్యుత్సాహం చూపెడు తుందని విమర్శించారు. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు రెండు కలిపి జమిలి ఎన్నికలు జరిపించి బిజెపి లబ్ధి పొంద వచ్చుననే ఆలోచన చేస్తుందని అన్నారు. బిజెపి తిరిగి అధికారం లోకి వస్తే దేశం లో ఇక ఎన్నికల నిర్వహణ అనేది ఉండదని విమర్శించారు. ప్రజలకు ఓటు వేసే అవకాశమే కల్పించదని అన్నారు. రాష్ట్రం లో కెసిఆర్ బిజెపికి అనుకూలంగా మారారని బిఆర్ఎస్ పార్టీ నాయకత్వంలో మార్పు వచ్చిందని అన్నారు. కేంద్రంలో బిజెపి పార్టీని రాష్ట్రం లో బిఆర్ఎస్ పార్టీని ఓడించటమే సిపిఎం లక్ష్యమని అన్నారు. కర్ణాటక రాష్ట్ర ఎన్నికలు తరువాత రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని, బిజెపి బలహీన పడుతుందని అన్నారు. కేసిఆర్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకం గా బిజెపికి అనుకూలంగా మారాడని అన్నారు. శాసనసభ ఎన్నికలలో ఏ పార్టీతో సిపిఎం పార్టీకి అవగాహన ఉండక పోవచ్చని వామపక్షాలు కలిసి ఎన్నికలలో పోటీ చేస్తాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల ఒకటో తారీకు నుండి ఏడో తారీఖు వరకు గ్రామాలలో నిరసన ప్రదర్శనలు చేయాలని ఈ నెల 10వ తారీఖు నుండి 17వ తారీకు వరకు సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించాలని కార్య కర్తలకు సూచించారు. ఎన్నికలు ముంచు కొస్తున్న తరుణం లో గ్రామాల లో పార్టీ




కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్య క్రమంలో మధిర నియోజకవర్గ ఇన్చార్జి చింతలచెరువు కోటేశ్వరరావు, మండల సిపిఎం పార్టీ కార్యదర్శి దివ్వెల వీరయ్య, సగ్గుర్తి సంజీవరావు, గొల్లపూడి కోటేశ్వరరావు, బేతి శ్రీనివాసరావు, రామిశెట్టి సురేష్, షేక్ నాగుల మీరా, జార్జి టెన్సన్, అనుమోలు వెంకటేశ్వరరావు, నాగులవంచ వెంకట్రామయ్య, పెసరపల్లి ఎమెలమ్మ, తోట సాంబశివరావు, కోటి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్

**ఇల్లందు, సెప్టెంబర్ 3(మనం న్యూస్):** ఆదివారం జి యం కార్యాలయం నందు ఏరియా సింగరేణి ఉద్యోగులకు బి-టైపు క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ లో ఫ్రెష్ ఎలాట్ మెంట్ చేంజ్ ఆఫ్ క్వార్టర్ కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించారు. ఈ సందర్భముగా ఇన్ ఛార్జ్ ఎస్వోటు జియం పంజాల శ్రీనివాసు మాట్లాడుతూ హాజరై అర్హత కలిగిన వారికి క్వార్టర్ అలాట్మెంట్ ఉత్తర్వులు జారిచేయ బడతాయని, అలాగే క్వార్టర్ ఎలాట్ మెంట్ కమిటి వారు పూర్తి పారదర్శకంగా, ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబంధనలకు అనుగుణంగా క్వార్టర్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి.మోహన్ రావు, డిజియం(వర్క్ షాప్) విజయ శేఖర్ బాబు, జూనియర్ అసిస్టెంట్ జి.వీరన్న ఉద్యోగులు పాల్గొన్నారు. బి.టెక్. కోర్సులో ప్రవేశానికి రెండవ దశ కౌన్సిలింగ్ ఇల్లందు ఏరియా సింగరేణి అధికారుల ఉద్యోగుల పిల్లలకు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, కాకతీయ యూనివర్సిటీ, కొత్తగూడెం నందు 2023-24 సంవత్సరానికి గాను బి.టెక్ కోర్సులలో ప్రవేశానికి మిగిలిన సూపర్ న్యూమరి సీట్స్ కోసం రెండవ దశ కౌన్సిలింగ్ కొరకు దరఖాస్తులు కోరడమైనదని ఏరియా జియం జాన్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారుల ఉద్యోగుల పిల్లలకు 09 సీట్లు మిగిలి ఉన్నాయని తెలిపారు. మొదటిసారి కౌన్సిలింగ్ సమయంలో దరఖాస్తు చేసుకొని ఇప్పుడు అడ్మిషన్ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్న అభ్యర్థులు కూడా వేదిక వద్ద కౌన్సిలింగ్ నేరుగా హాజరుకావడానికి అనుమతించనున్నట్లు తెలిపారు. ఇట్టి కౌన్సిలింగ్ లో పాల్గొనే అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రం, స్థానికం/నాన్-లోకల్ సర్టిఫికేట్, 2023లో తెలంగాణా రాష్ట్రము నిర్వహించిన ఎంసెట్ ర్యాంక్ కార్డు, ఉద్యోగి ఐ.డి. కార్డు (ఒరిజినల్) తో తేది.06.09.2023(బుధవారం) నాడు యూనివర్సిటీ



కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, కొత్తగూడెం, ప్రాంగణం లో నిర్వహించబడే కౌన్సిలింగ్ కు ఉదయం 10:30 గంటలకు రిపోర్ట్ చేయాలని తెలిపారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ



**ఏన్కూరు, సెప్టెంబర్ 3(మనం న్యూస్):** మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ ఆదేశాల మేరకు ఆయన అభిమానులు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో చిలుకూరి మౌనిక-జీవకుమార్ అనే వికలాంగ దంపతులకు నిత్యవసరాలు పంపిణీ చేసి ఆర్థిక సహాయం చేశారు. అదేవిధంగా బ్యాండ్ జానీ అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతుండగా అతన్ని పరామర్శించి, నిత్యవసరాలు, ఆర్థిక సహాయం చేశారు. ఈ సహాయాన్ని స్థానిక నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, ఏరువ నవీన్, పొన్నం హరికృష్ణ, చీటి కోటేశ్వరరావు, ముదిగొండ నాగేశ్వరరావు, పూర్ణకంటి నాగరాజు, షేక్ నజీర్, చీటి ముత్తయ్య, సురేష్, రాకేష్, శ్రీను పాల్గొన్నారు.

# వీరుల త్యాగాలను గౌరవిద్దాం..

**– బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ నాయక్**

**ఏన్కూరు, సెప్టెంబర్ 3(మనం న్యూస్):** దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి అమరులైన వీరులందరినీ ప్రతిఒక్కరూ గౌరవించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్యాంసుందర్ నాయక్ అన్నారు. స్వాతంత్ర్య పోరాట యోధుల జ్ఞాపకార్థం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నా నేల.. నా దేశం పేరుతో వీరులు నడయాడిన ప్రతి గ్రామం నుండి మట్టి సేకరించే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఏన్కూరు మండల కేంద్రంలోని రామాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి రంగాచార్యులు దేవాలయంలోని మట్టిని కలశంలో వేసి నా నేల.. నాదేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్యాంసుందర్ నాయక్ మాట్లాడుతూ..దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరులలో ప్రతిఒక్కరినీ గుర్తు చేసుకునేందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఢిల్లీలో వీరుల జ్ఞాపకార్థం అమృత స్మృతివనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆ స్థూపంలో నింపేందుకే దేశంలోని ప్రతి గ్రామం నుండి మట్టిని సేకరించి ఢిల్లీకి పంపే ఏర్పాట్లను ఒక పండుగలా నిర్వహిస్తున్నామని తెలిపారు. బీజేపీ కార్యకర్తలు పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరినీ కలుపుకుపోతూ మట్టి సేకరించే



కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల గంగుల నాచారంలో అనారోగ్యంతో మరణించిన తురసం వెంకటేశ్వర్లు, మల్కం నాగమణి కుటుంబాలను పరామర్శించి, సంతాపం తెలియజేశారు. ఇరువురి కుటుంబాలకు యాభై కేజీల చొప్పున బియ్యాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో నా నేల.. నా దేశం కార్యక్రమం మండల ఇంచార్జ్ దొంతు జ్వాలా, నర్సింహారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవూరి నాగేశ్వరరావు, గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి ఈసం రమేష్, మండల ప్రధాన కార్యదర్శులు చింతనబోయిన రాందాస్, గుగులోత్ శశికిరణ్, నాయకులు వజినేపల్లి దర్గయ్య, ఏర్పుల భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**కరకగూడెం, సెప్టెంబర్ 3 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం చిరుమల్ల గ్రామపంచాయతీ రాయణ పేట గ్రామానికి చెందిన కొమరం రాంబాబు కుమార్తె బేబి సృజన అంజలి కి 22000 /-రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్ ను కరకగూడెం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య, బూర్గంపాడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమరం రాంబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతు నిరుపేదల ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు.నిరుపేద కుటుంబాల వైద్యఖర్చులు నిమిత్తం అప్పులు చేసి అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నగదు మంజూరు చేసి భరోసా కల్పిస్తున్నారని పేర్కొన్నారు.

## వెంకయ్య కుటుంబాన్ని పరామర్శించిన తమ్మినేని



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 3 (మనం న్యూస్) :** సిపిఎం సీనియర్ నాయకుడు గడిపుడి పెద్ద వెంకయ్య కుటుంబాన్ని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సోమవారం పరామర్శించారు. తిరుమలాయపాలెం మండలం తాళ్ళచెరువు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు గడిపుడి పెద్ద వెంకయ్య భార్య ఉషారాణి ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గారు తాళ్ళచెరువు గ్రామానికి వచ్చి గడపుడి పెద్ద వెంకయ్య గారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఉషారాణి గారు చనిపోయేంతవరకు వామపక్ష భావాలతో నిండి ఉన్నారని పెద్ద అంకయ్య పోరాటాలు చేసే టైంలో చేదోడువాదోడుగా ఉండి ఉద్యమానికి సహకరించారని ఆమె మృతి పార్టీకి తీరని లోటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, తుళ్లూరు నాగేశ్వరరావు, నాగాటి సురేష్, దాసరి మహేందర్ వశిపొంగు వీరన్న కొత్తపల్లి వెంకన్న రేపాకు లా వెంకన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉపేందర్ దామోదర్ రాజా పాల్గొన్నారు.

## నేటి ఇందిరా పార్క్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

## డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



**మధిర, సెప్టెంబర్ 3(మనం న్యూస్):** బిఆర్ ఎస్ పార్టీ, ప్రభుత్వం హామీలు వైఫల్యాలపై నిరసనగా హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద సోమవారం జరిగే ధర్నాను జయ ప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కోరారు. టిడిపి శ్రేణులంతా భారీగా తరలి రావాలని కోరారు.

# గులాబి రంగు పురుగు నివారణకు లింగాకర్షణ బుట్టలు ఎంతో ఉపయోగకరం

### ఎల్డిసి కంపెనీ ప్రతినిధి చిట్టిమల్లి అఖిలేష్

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 3 (మనం న్యూస్):** ప్రత్తి లో గులాబి రంగు పురుగు నివారణకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో రైతులకు గులాబీ రంగు పురుగు నివారణకు ప్రత్యేకంగా రైతులకు ఆహ్వానం కల్పించి నివారించేందుకు లింగాకర్షణ బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎల్డిసి ప్రతినిధి చిట్టి మల్ల అఖిలేష్ మాట్లాడుతూ ప్రతి సాగు చేసే రైతులు చీడపీడలతో గులాబి రంగు పురుగు తో తెలంగాణ పత్తి పంట రైతులు నష్టపోతున్నారని ఎల్డీసీ కంపెనీ వారు ప్రతి జిల్లాకి తెలియజేసే విధంగా రైతులను చైతన్యవంతం చేస్తున్నామని అన్నారు. గులాబీ రంగు పురుగు పత్తి సాగులో ఎంతో తీవ్రత చూపిస్తుందని ఆ వ్యాప్తి కలిగిన చోట పూర్తిగా పత్తి పంట నాశనం అవుతుందని దానిని అధిగమించేందుకు ఎల్డిసి కంపెనీ వారు చేపట్టిన పంట సస్యరక్షణలో భాగంగా లింగాకర్షణ బుట్టలను పెట్టడం ద్వారా గులాబీ రంగు పురుగును అరికట్టొచ్చని వారు తెలిపారు. వచ్చిన ప్రతి రైతులందరికీ ఉచితంగా లింగాకర్ష బుట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బేయర్ క్రాఫ్ సైన్స్ తెలంగాణ మేనేజర్ డి. లక్ష్మి నారాయణ, ఎల్ డి సి ప్రతినిధి చిట్టిమల్లి అఖిలేశ్ ఎల్ డి సి ఉపేందర్ రెడ్డి, వాద్వాని ప్రతినిధి సైదా మరియు రైతులు పసలాది ముత్తయ్య, యన్. వీరన్న, కంపాటి శేషయ్య, చామకూరి వెంకన్న రాయల రాజా కంపాటి శ్రీనివాసరావు పులిగుజ్జు వెంకటస్వామి పప్పుల సుధాకర్ ధనియాకుల వెంకటేశ్వర్లు అంగిరేకుల బిక్షం తదితరులు పాల్గొన్నారు.




# కూసుమంచిలో ఘనంగా ముత్యాలమ్మ జాతర

**కూసుమంచి, సెప్టెంబర్ 3(మనం న్యూస్):** కూసుమంచిలో ఆదివారం నాడు ముత్యాలమ్మ జాతర ఘనంగా జరిగింది .ఇంటి ఇంటికి మహిళలు బోనాలు ఎత్తుకొని పురవీధుల్లో కదం తొక్కినారు . పాటలతోటి, డీజే డాన్సులతోటి, ఆటపాటలతోటి ,పురవీధుల్లో కథను దొక్కి నడిబొడ్డున గల బొడ్రాయి సెంటర్లో పూజలు నిర్వహించి ,అనంతరం మహిళలు ఊరేగింపుగా ఎడ్లబండ్లపై ముత్యాలమని తీసుకొని ముత్యాల దేవాలయం దగ్గర ఘనంగా బోనాలు మొక్కులు చెల్లించి జాతర నిర్మించినారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చెన్న మోహన్ రావు. వార్డు నెంబర్లు సలవాది వేణు , ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ ,వార్డు నెంబర్లు వెంకన్న ,మంద పార్వతి ,అరవ పెల్లి రామ్బాయమ్మ ,మాజీ సర్పంచ్ బాజీ భారీద్రం ,గ్రామ పెద్దలు గుండా దామోదర్ రెడ్డి ,అర్వపల్లి జనార్ధన్ ,అరవ పెల్లి మల్లికార్జున్ ,అరవ పెల్లి సతీష్ , సతీష్ ,కూసుమంచి హోటల్ సెంటర్ అఖండ ,ఆర్ఎంపీ డాక్టర్ శంకర్ ,తదితరులు పాల్గొన్నారు.



## డాక్టరేట్ పొందిన నాగరాజుకు ఘన సన్మానం





**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 3 (మనం న్యూస్) :** ఇటీవల డాక్టరేట్ పొందిన తిమ్మిడి నాగరాజును పలువురు సన్మానించారు. మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో నిరుపేద దళిత కుటుంబంలో జన్మించి ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని కష్టపడి చదివి ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ పట్టా సాధించిన నాగరాజు ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు చేరుకుంటారని పేదరికం విద్యకు అడ్డం కాదని పేర్కొన్నారు. అనంతరం తిమ్మిడి నాగరాజు తల్లిదండ్రులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ ఎంఎల్ఏ గుమ్మడి నర్సయ్య, జడ్పిటిసి చంద్ర అరుణ, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఆమంచి నాగేశ్వరరావు, అడ్వకేట్ బిచ్చాల తిరుమల్ రావు, రాజారం సర్పంచ్ బాణాల మధుసూదన్ రెడ్డి, బచ్చోడు తండా సర్పంచ్ బానోత్ బిక్షం నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, అడ్వకేట్ జిలకర చంద్రమౌళి, బహుజన న్యూ స్ సీఈవో జిలకర కృష్ణకర్, రంజిత్ కుమార్, మురళీకృష్ణ , మహేష్ సైదులు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాల పంపిణీ



**కారేపల్లి, సెప్టెంబర్3 (మనం న్యూస్) ;** మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ఆటో డ్రైవర్లలకు ఖాకి చొక్కాలు పంపిణీ చేశారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావుకు చెందిన నామ ముత్తయ్య ట్రస్ట్ సుమారు వందమందికి పైగా ఆటో డ్రైవర్లకు కాకి చుక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులుగా ప్రభుత్వం సహకారంతో ప్రజలకు సేవ చేయడంతో పాటు వ్యక్తిగతంగా తమ ట్రస్టు ద్వారా నామ నాగేశ్వరరావు అనేక సేవా కార్యక్రమాలు గతంలో సైతం సింగరేణి మండలంలో నామ ముత్తయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో బోర్లు వేయించడం లాంటి అనేక కార్యక్రమాలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడొత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ ధారవత్ మంగిలాల్, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు బత్తుల శ్రీనివాస్, బాణోత్ రూప్ల, సర్పంచ్ లు మాలోత్ కిషోర్, బాణోత్ కుమార్, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, మండల మీడియా కన్వీనర్ భూక్య రాంకిషోర్ నాయక్, మైనార్టీ నాయకులు షేక్ సంశుద్దిన్, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# 7 వరకు సిపిఎం ధర్నాలు

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 3 (మనం న్యూస్) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఒకటో 1 నుంచి 7 తారీఖు వరకు నిరసన కార్యక్రమాలు చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా మండల వ్యాప్తంగా ఆందోళన చేయనున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ అన్నారు. స్థానిక తిరుమలాయపాలెం గజ్జల వెంకటయ్య భవనంలో సిపిఎం మండల నాయకులు తుళ్లూరు నాగేశ్వరావు అధ్యక్షులు జరిగిన మండల కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హామీలను నెరవేర్చాలన్నారు. మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, మండల నాయకులు దాసరి మహేందర్, నాగాటి సురేష్, బింగి రమేష్, వశపొంగు వీరన్న, కొత్తపల్లి వెంకన్న, నెరుసుల వెంకటేష్, రేపకుల వెంకన్న, తంగెల రమేష్, దిండు మంగపతి, పద్మనాబుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రావణమాసం సందర్భంగా బోనం ఎత్తిన భక్తులు







**కరకగూడెం, సెప్టెంబర్ 3 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల పరిధిలోని మోతే చిరుమల్ల గొల్లగూడెం కరకగూడెం రేగళ్ల గ్రామం లో గల ముత్యాలమ్మ ఆలయం లో శ్రావణమాసం సందర్భంగా భక్తుల కొంగు బంగారం గ్రామాన్ని సల్లగా చూసే తల్లి ,గ్రామ దేవత గా భావించి ముత్యాలమ్మ తల్లికి ఆదివారం రోజున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలతో మొక్కులు చెల్లించారు. ఊరిని ఊర్లో ప్రజలందరినీ చల్లగా ఆ తల్లి చూస్తుందని నమ్మకంతో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో బోనం ఎత్తి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ అని భక్తులు చెబుతున్నారు. మొక్కలు చెల్లించిన వారిలో ఇల్లందుల సమ్మయ్య, పెదలాలయ వెంకటేశ్వర్లు యేసు, నరేష్, సురేష్, గౌతం, బన్నీ, స్రవంతి, సమ్మక్క, నాగలక్ష్మి, బేబీ, రమణ, లక్షిత, దీక్షిత, శిరీష, నాగు పాపమ్మ, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# న్యూడెమోక్రసీ నేతకు ఇఫ్టూ జాతీయ కార్యదర్శి నివాళి

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 3 (మనం న్యూస్) :** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు రామనబోయిన వీరస్వామి పెద్ద కుమారుడు శ్రీను మరణ వార్త తెలుసుకున్న ఇఫ్టూ జాతీయ కార్యదర్శి పి ప్రసాద్ ఆదివారం ఆయన భౌతికాయాన్ని సందర్శించి వారికి నివాళులర్పిచారు. పార్టీలో అంతర్గత విబేదాలు వచ్చినప్పటికీ నమ్మిన సిద్ధాంతం కోసం తన తుదిశాస విడిచే వరకు న్యూడెమోక్రసీ పార్టీ లో పనిచేశారన్నారు. అనంతరం శ్రీను భౌతికాయాన్ని గ్రామ పురవీధులలో భారీ ప్రదర్శనగా ఊరేగించి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ నాయకులు అచ్చా ఉప్పలయ్య, వీరస్వామి తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.



# బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

...కేసీఆర్ పాలనకు అన్ని వర్గాల ప్రజల ఆదరణ

...బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే సమగ్ర అభివృద్ధి

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 3 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సహా ఇతర పార్టీల నుంచి సుమారు 20కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరాయి. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఏ రేగా కాంతారావు సమక్షంలో బర్ల పెద్దబాబు, బర్ల కొండయ్య తది తరులు సుమారు 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారుఅనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రాబోయే రోజులలో మరిన్ని చేరికలు ఉంటాయన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ సంకల్పంతో ప్రపంచమే అబ్బురుపడేలా పునర్నిర్మించారని కొనియాడారు. పార్టీలో కొత్త పాత అన్న తేడా లేకుండా అందరూ కలిసి బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ అన్వర్ బూర్గంపహాడ్ సర్పంచ్ సిరిపురం సప్న, బిఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులు గోనెల నాని, పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికి బిఆర్ఎస్ అభివృద్ధి కార్యక్రమాల ప్రచారం

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 3 (మనం న్యూస్):** పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఇంటింటికి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అభివృద్ధి కార్యక్రమాల ప్రచారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామం లో గల పాత పంచాయతీ ఆఫీస్ ఏరియాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చేసిన అభివృద్ధి కార్యక్రమల గురించి వివరిస్తూ ఇంటింటికి తిరిగి కరపత్రలను అందజేస్తూ, ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయ లేదా అని అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణ చందర్ , సారపాక టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సోము లక్ష్మి చైతన్య రెడ్డి, మండల ఎస్.సి. సేల్ అధ్యక్షులు వలదాసు సాలయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తుపాకుల రవి,మిర్యాల నరసింహారావు, బొబ్బిలి, కౌలూరి వీరయ్య, రాయల నరేందర్, గొడ్ల రాజు,బింగి రాజు, దాసరి మోహనరావు చెలికాని శివరామ కృష్ణ , గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు



# మధిర మున్సిపాలిటీలో ఆర్టీసీ డిపో రోడ్ అంతా గుంతలమయం

**–ప్రమాదాలు జరుగుతున్న స్పందించిన అధికారులు**

**మధిర, సెప్టెంబర్ 3(మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ వి కాంప్లెక్స్ నుండి బస్ బస్టాండ్, రైల్వే స్టేషన్, ట్యాంక్ బండ్, మూడో వార్డు అంబర్పేట వెళ్లే మార్గంలో నిత్యం రద్దీగా ఉంటుంది. శని ఆదివారాల్లో మధిర మున్సిపాలిటీ కి చెందిన ప్రజలు ఆహ్లాదం కోసం ట్యాంక్ బండ్ వెళ్తూ ఉంటారు ఈ మార్గంలో అనేకమైన గుంటలు ఉండడం చేత అటుగా వెళ్లే ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా పోస్ట్ ఆఫీస్ , బిఎస్ఎన్ఎల్ కార్యాలయాల ముందు పెద్ద గుంటలుగా ఏర్పడి వర్షం వచ్చినప్పుడు నీళ్లు నిలవడంతో పోస్ట్ ఆఫీస్ కి , బిఎస్ఎన్ఎల్ కార్యాలయానికి వెళ్లే వాళ్ళు ఇబ్బంది పడుతున్నారు. అనేకసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన కూడా ఇప్పటివరకు స్పందించలేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి గుంతలకు మరమ్మతులు చేయించవలసిందిగా ప్రజల కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎక్కువ ప్రమాదాలు జరగకముందే నివారణ చర్యలు భాగంగా ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చాలని మధిర పట్టణ ప్రజల కోరుతున్నారు.





# మృతుల కుటుంబాలను పరామర్శించిన కందాళ

**కూసుమంచి, సెప్టెంబర్ 3 (మనం న్యూస్):** కూసుమంచి మండలం లోక్యా తండా గ్రామ శాఖ అధ్యక్షులు వడిత్య సాయి కుమార్ తల్లి పార్వతమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి వారి స్వగ్రామంలో వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లోక్యా తండాలో తేజవత్ దసలి,వడిత్య మంచ్యా నాయక్ ,కొత్త తండాలో వడిత్య సురేష్,పూరి చిత్ర పట్టాలకు పూలువేసి,వారి కుటుంబాలను పరామర్శించి 10,000/- రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని ఈ 4 కుటుంబాల సభ్యులకు అందించారు పాలేరు శాసనసభ్యులు కందాలు ఉపేందర్ రెడ్డి , ఈ కార్యక్రమంలో జరుపల బాలాజీ నాయక్ ఎంపీటీసీ , గ్రామ పెద్దలు .తదితరులు పాల్గొన్నారు



.సర్పంచులు .ఎంపీటీసీలు .పార్టీ నాయకులు. అందరూ పాల్గొన్నారు.

# ఆత్మా కమిటీ చైర్మన్ ని సన్మానించిన సేవ్ భద్రాద్రి సభ్యులు

**... మరిన్ని పదవులు అధిరోహించాలని పలువురు ఆకాంక్ష**



**భద్రాచలం, సెప్టెంబర్ 3 (మనం న్యూస్):** గ్రీన్ భద్రాద్రి పి.ఆర్.ఓ. యల్ వెంకటేశ్వర్లును భద్రాచలం డివిజన్ ఆత్మా కమిటీ చైర్మన్ గా ఎంపికచేసిన సందర్భంగా సేవ్ భద్రాద్రి సభ్యులు ఆదివారం పాకాల దుర్గాప్రసాద్ ఇంటి దగ్గర ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు, సేవ్ భద్రాద్రి అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే అధునాతన వ్యవసాయ విధానాలను, రైతులకు మరింత ప్రోత్సాహకారిగా ఉంటూ తగిన సలహాలు సూచనలు అందించాలని, తద్వారా రైతులకు విశేష కృషి అందించాలని అభిలాషించారు. అతి పిన్న వయస్సులో ఉన్నత విద్యా అభ్యసించి ,రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనేక ఉన్నత పదవులు రావడం యల్ వి కష్టపడే తత్వాన్ని కి నిదర్శనం అన్నారు. అలాగే ముందు ముందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సేవ్ భద్రాద్రి సభ్యులు పాకాల లక్ష్మి, చారుగుళ్ల శ్రీనివాస్, ఎస్.కే. అజీమ్, బి.వెంకటరెడ్డి, పరిమి సోమశేఖర్, కె.అబ్రహం, పి.మునికేశవ్ జిందా , సలీం, తాళ్లపూడి రాము, కుంచాల రాజారామ్, వెంకటాచారి, లాయర్ తిరుమలరావు, చిట్టే లలిత, లోకేష్, ఎ.నాగేశ్వర రావు, రవికుమారి, కృష్ణమోహన్, డి. ఎస్. మూర్తి, సలీం, నరసింహారావు, కె.సంతోష్ తదితరులు పాల్గొన్నారు. తనను సన్మానించినందుకు లకావత్ వెంకటేశ్వర్లు సేవ్ భద్రాద్రి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పౌష్టికాహారం లోపంతో బాధపడుతున్న బాలుడికి పైడి సాయి సహాయం



**దమ్మపేట, సెప్టెంబర్ 3(మనం న్యూస్) :** దమ్మపేట గ్రామానికి చెందిన జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు కుమారుడు పైడి సాయి పుట్టినరోజు నాడు పైడి సాయి కుమార్ మానవత్వాన్ని మరోసారి చాటుకున్నాడు. ఆదివారం తన పుట్టిన రోజు సందర్భంగా ఏదైనా ఒక మంచి కార్యక్రమం చేయాలనే ఆలోచించి పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలుడికి చేయూతనిచ్చారు. దమ్మపేట మండలం జమేదార్ బంజర గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఓఇర్పా ప్రసాద్ వెంకటలక్ష్మిల కుమరుడు జీవన్ కుమార్ పౌష్టికాహారం లోపం వలన నడవలేని స్థితిలో ఉన్నాడు. చేతుల్లో బలం లేక కనీసం ఆహారం కూడా చేతితో తినలేని పరి స్థితిలో ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న పైడి సాయి కుమార్ తన పుట్టినరోజు సందర్భంగా ఆదివారం బాలుడి ఇంటికి వెళ్లి పండ్లు, జీడిపప్పు, బాదంపప్పు, పిస్తా, ఖర్జూర, హార్లిక్స్ తదితర బలమైన ఆహారాల పదార్థాలను ఆ బాలుడుకి అందించారు. వైద్యులతో మాట్లాడి రానున్న రోజుల్లో బాలుడు మంచి మందులు ఇప్పిస్తానని, జీవన్ కుమార్ కు ప్రతీ నెల పౌష్టికాహారం అందిస్తానని హామీ ఇచ్చారు. సహాయం చేసిన పైడి సాయికుమార్ కు తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. పైడి సాయి కుమార్ నీ పలువురు అభినందించారు.

## కంటైనర్ ఢీకొని మైసా సైదులు మృతి

**కూసుమంచి, సెప్టెంబర్ 3 (మనం న్యూస్):** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్‌గూడెం వద్ద బైక్‌ని కంటైనర్ ఢీకొట్టింది. దీంతో నేలకొండపల్లి చెందిన మైసా సైదులు (36) మృతి చెందా డు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**మధిర, సెప్టెంబర్3(మనం న్యూస్):** మధిర బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ వివిధ అనారోగ్య కారణాలతో హాస్పిటల్లో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులతో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న సందర్భంలో వాటిని ముఖ్యమంత్రి సహాయనిధి ఆఫీసుకు పంపగా వారు పెద్ద మనసుతో అనారోగ్యం గా ఉన్న కుటుంబాలను ఆదుకోవాలి అనే ఉద్దేశం తో చెక్కులను మంజూరు చేసి పంపగా వాటిని మీకు అందజేయడం చాలా ఆనందంగా ఉందని గతంలో ప్రభుత్వాలు పాలకులు ప్రజల సమస్యలను పట్టించుకోని రోజుల నుండి ఈరోజు ప్రతి ఒక్క కుటుంబానికి, ప్రతి చిన్న విషయానికి అండగా ఉంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి మనమందరం చల్లని ఆశీస్సులతో మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కెసిఆర్ ని మూడోసారి ముచ్చటగా ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన మదన్ లాల్



**కారేపల్లి, సెప్టెంబర్3 (మనం న్యూస్) ;** మాజీ ఎమ్మెల్యే వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ ఆదివారం కారేపల్లి మండలంలో పర్యటించారు. ఆయనకు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వెంకట్యాతండాలో ఆర్ఐ గుగులోత్ మంగ్యా కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. విశ్వనాథపల్లిలో బీఆర్ఎస్ నాయ కులు తాతా వెంకటేశ్వర్లు మాతృమూర్తి తాతా రాంబాయమ్మ ఇటివల అనారోగ్యంతో మృతి చెందారు. రాంబాయమ్మ కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతిని తెలిపారు. మాధారంలో వడ్డె వెంకటేశ్వర్లు తల్లి దుర్గమ్మ మృతి చెందగా ఆ కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, రైతు బంధు జిల్లా సభ్యులు ఉన్నం వీరేందర్ మాజీ రైతు బంధు మండల కన్వీనర్ హన్మకొండ రమేష్, నాయకులు టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు భూక్య చందునాయక్, ఎస్.కే.గౌసుద్దీన్, యువ నాయకుడు బానోత్ రాజేష్ నాయక్, డొంకెన రవీందర్, గుగులోత్ శివ, దారావత్ వికాస్, బొల్లి అప్పారావు, అజ్మీర నరేన్, భూక్యా మోహన్ రావు, బర్మావత్ కోటి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ



**మణుగూరు, సెప్టెంబర్ 3 (మనం న్యూస్) :** బిఆర్ ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను మండలంలోని ఉడతానేనిగుంపు గ్రామంలో జడ్పిటిసి పోశం నరసింహారావు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో శక్తి వంచన లేకుండా ఎమ్మెల్యే రేగా కాంతారావు కృషి చేశారన్నారు. సంక్షేమ కార్యక్రమాలలో మన రాష్ట్రంలో తప్ప ఏ ఇతర రాష్ట్రాల్లో జరగట్లేదని అన్నారు. అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కాంతారావుని రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కంభంపాటి శ్రీను, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్దెల తిరుమలరావు, ఉసికెల రమణ, సంతాపురి వెంకటేశ్వర్లు, కత్తుల మోహన్రావు, భాషపోగు వెంకటేశ్వర్లు, వేర్పుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దప్రోలు కోటేశ్వరరావుకు పొన్నం పరామర్శ

**బోనకల్, సెప్టెంబర్ 3(మనం న్యూస్):** సిపిఎం బోనకల్ మండల కమిటీ సభ్యులు పెద్దప్రోలు కోటేశ్వరరావు కి ఇటీవల గుండె ఆపరేషన్ చేశారు. ఆదివారం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీ పొన్నం వెంకటేశ్వరావు , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరావు పెద్ద బీరవల్లి గ్రామంలోని పెద్దప్రోలు కోటేశ్వరావు ఇంటికి వెళ్లి ఆయన్ని పరామర్శించారు, ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో పెద్ద బీరవల్లి శాఖ సభ్యులు ఆళ్ల ప్రసాదు, పార్టీ మాజీ కార్యదర్శి చల్లాగొండ్ల రామనరసయ్య, మాదినేని నరసింహారావు ఉన్నారు.



# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి



**భూర్గంపహాడ్, సెప్టెంబర్ 3 (మనం న్యూస్):** ఈ నెల 9వ తేదీన భద్రాచలం కోర్టులో లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడే కేసులలో రాజీ పడవచ్చు అని, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో అతి తక్కువగా 500 లోపు ఫైన్ వేయబడుతుందనీ, సెప్టెంబర్ 1వ తేది నుండి 9వ తేది వరకు ఏ రోజైనా మీరు కోర్టులలో పెండింగ్లో ఉన్న అన్ని రకాల రాజీపడదగిన క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద పరిహార కేసులు, లేబర్ కేసులు, సివిల్ కేసులు, కోర్టుల వరకు వెళ్లని రాజీపడ దగిన ముందస్తు తగాదాలు ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరిం చుకోవచ్చు అని ఎస్ఐ రాజకుమార్ తెలియజేసారు.

## తుమ్మలన్న కదలిరా అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు




**ఏన్కూరు, సెప్టెంబర్ 3(మనం న్యూస్):** ఇటీవల బిఆర్ఎస్ పార్టీ నుండి టికెట్ తిరస్కరణకు గురైన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఉద్దేశించి ఆయన అభిమానులు మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన ఓ ప్లెక్సీ చర్చనీయాంశంగా మారింది. 'తుమ్మలన్న రా కదలిరా జనమంతా ప్రభంజనం లా నీ వెంట' అంటూ కాంగ్రెస్ పార్టీలో చేరాలంటూ ఆయన అభిమానులు కోరుకుంటున్నారు. కానీ తుమ్మల మాత్రం మౌనం పాటిస్తున్నారు. కాగా ఈనెల 6న ఢిల్లీలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని సమాచారం.

## తుమ్మలని మర్యాదపూర్వకంగా కలిసిన తాటి



**దమ్మపేట, సెప్టెంబర్ 3(మనం న్యూస్) :** దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో మాజీ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావుని వారి నివాసంలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాటి మాట్లాడుతూ అభివృద్ధికి మారుపేరు తుమ్మల నాగేశ్వరావు అని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ గ్రామంలో చూసిన మీరు చేసిన అభివృద్ధి కనిపిస్తుందని, తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు కూడా మీ సేవలతో ఉమ్మడి రాష్ట్రానికి గుర్తింపు తెచ్చినటువంటి నాయకుడుగా మీ సేవలు తెలంగాణ రాష్ట్రానికి అవసరమని అభిమానులు కార్యకర్తలు, నాయకులు కోరుకుంటున్నారని తెలిపారు. తప్పనిసరిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది, మీ సేవలు తెలంగాణ రాష్ట్రానికి అవసరం ఉంది, మీరు కాంగ్రెస్ పార్టీలో చేరితే బాగుంటుందని కోరారు.

